పెట్రోల్ పోసి నలుగురి హత్య..

- సాయికి మరణశిక్ష ఖరారు..
- మరో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ) : నారాయణగూడ పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో ప్రధాన నిందితుడు రాగుల సాయికి మరణ శిక్ష విధించేందుకు తెలంగాణ హైకోర్టు ద్వారా సెక్షన్ 366 సీఆర్పీసీ కింద అనుమతి తీసుకున్న నాంపల్లి రెండో అదనపు జిల్లా కోర్టు జడ్జీ వినోద్‌కుమార్ శిక్షను ఖరారు చేస్తూ సంచలన తీర్పు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం మరణశిక్ష విధించేందుకు హైకోర్టును ఆశ్రయించగా అమలుకు వీలుకల్పించడంతో జిల్లా కోర్టు తీర్పును ప్రకటించడం ఆలస్యమైంది. ఈ కేసులో ఉన్న రెండో ముద్దాయి ఏ.రాహుల్‌కు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించింది. నారాయణగూడ ఫ్లై ఓవర్ కింద నివసిస్తున్న ఆర్తి, రాగులసాయి భార్యాభర్తలు.. ఇద్దరి మధ్య గొడవల కారణంగా ఆర్తి స్నేహితుడు నాగరాజును పెండ్లి చేసుకుంది. దీంతో ఆర్తిపై కక్ష పెంచుకున్న సాయి కడతేర్చేందుకు స్నేహితుడితో కలిసి పథకం ప్రకారం.. పెట్రోల్ పోసి నిప్పంటించారు. కడుపులో ఉన్న 8నెలల బిడ్డతో ఆర్తి, నాగరాజు, కుమారుడు విష్ణులను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సాక్షుల వాంగ్మూలాలు, సాక్ష్యాధారాల్ని సేకరించిన తర్వాత పోలీసులు కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ చేపట్టిన అనంతరం జిల్లా కోర్టు.. నిందితులు నేరం చేసినట్టు రుజువుకావడంతో మరణశిక్షతో పాటు యావజ్జీవ కారాగార శిక్షలను ఖరారు చేసింది. నిందితులిద్దరూ 30 రోజుల్లోపు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి అప్పీల్ చేసుకునేందుకు ఉత్తర్వుల పత్రాన్ని హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థకు పంపుతున్నట్టు కోర్టు పేర్కొంది. తెలంగాణ హైకోర్టు న్యాయసేవాధికార సంస్థ తరపున ఉచిత న్యాయసేవల కోసం ఇద్దరు నిందితులకు వెసులుబాటు కల్పించింది. హైకోర్టు తీర్పు ప్రకారం మరణశిక్ష అమలుకు చర్యలు తీసుకోనుంది.

ఆహ్లాదంలో అశ్లీల నృత్యాలు

దుండిగల్, డిసెంబర్ 21: బాచుపల్లిలో పబ్ కల్చర్ విశృంఖలంగా మారుతోంది. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండానే బార్ అండ్ రెస్టారెంట్ మాటున బాచుపల్లిలో పబ్‌లను తలదన్నే రీతిలో నిర్వాహకులు పగలు, రాత్రి అనే తేడా లేకుండా డీజే సౌండ్‌లతో, యువతులతో అశ్లీలంగా నృత్యాలు చేయిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. డీజే సౌండ్‌తో ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్టీసీ కాలనీవాసుల ఫిర్యాదుతో బాచుపల్లి పోలీసులు, ఎస్‌ఓటీ పోలీసులు 'ఆహ్లాదం పెగ్ బ్రోబార్ అండ్ రెస్టారెంట్'పై దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా లేజర్ లైట్ వెలుగుల్లో డీజే సౌండ్ హోరు లో పలువురు యువతీ యువకులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ, అసభ్యకరంగా నృత్యాలు చేయిస్తున్నట్లు గుర్తించారు. దీంతో మ్యూజిక్ ఈక్విప్‌మెంట్లను సీజ్ చేసిన పోలీసులు నిర్వాహకులు సూర్యం, రఘుపవన్‌రెడ్డి, రవికుమార్‌ను అరెస్ట్ చేశారు. కాగా, ఇటీవల ఈ రెస్టారెంట్‌ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హన్మంత్‌రెడ్డి ప్రారంభించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-337706

TRAINING

★ఫొటోషాప్ ఉపయోగించి అల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటివద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ అల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: +91 7382075928. NT-339338

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326901

PLOT FOR SALE

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720. NT-326615

★Patancheru Farm Plots & Shadnagar, Maheswaram, Kollur, Patancheru & Sarafarapalli. HMDA & DTCP Layout with LP Nos Plots Sale. Ph: 8639235411 NT-326923

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

PLOT FOR SALE

★Badangpet, Annapurna Nagar Colony, East Facing, 267 Sq.yds. Commercial Plot for Sale. Clear Title: 9866179424. NT-338984

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

FLAT FOR SALE

★Sai Teja Challa Elite, Thukkuguda Beside HP Petrol Bunk Line, E, W, N/F 2 & 3BHK (1150 & 1895 S.Ft.), No GST & Ready to move. 8008747444 / 9010047444. New Year Offer Price. NT-327353

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd., New 2 & 3 BHK, 1000-1550 Sft. @ 5500 per Sft. Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-326916

★మాసబ్ ట్యాంక్, సరోజినీదేవి కంటి ఆసుపత్రి దగ్గరలో కొత్త కన్‌స్ట్రక్షన్, గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. లోన్ వస్తుంది. Ph: 8919836685. NT-326924

HOUSE FOR SALE

★Tukaram Gate, Near Rio Point Hotel, 58 Sq.yds., G+3 House for Sale @ 1.10 Cr. Negotiation. Rent Coming 28K. Contact: 9966901862 / 9246967172. NT-326911

RENT COMMERCIAL

★Nalgonda Town, More Super Market, Hyd. Rd., Nr. NTR Statue, 2nd Floor, 3800 Sft., Lift, Steps, Parking. 9848432286. NT-1626

WANTED

★RTC X రోడ్స్ గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో హౌస్ కీపింగ్‌కు ఉడ్చుటకు, కడుగుటకు స్త్రీ/పురుషులు, భార్యభర్తలైన కావలెను. మంచి జీతము+ఉ-వసతి+భోజనం. ఫోన్: 9292101119. NT-337301

★మెహిదీపట్నం-అత్తాపూర్ రోడ్‌లో జ్యోతినగర్ నందు ఇంటిపని మరియు వంటపని చేయుటకు ఆడమనిషి వెంటనే కావలెను మరియు డ్రైవర్ కూడా కావలెను. మంచి జీతం. Ph: 9885890222 / 8008885795. NT-327123

★Wanted Automobile Workshop Mechanics and Auto Electrician for Ashok Leyland (LcvS) Contact: 9848428771. NT-339204

★అబిడ్స్‌లో మహిళల చీరలు, సూట్‌లు మరియు లెహంగా షోరూమ్‌లో అనుభవం ఉన్న సేల్స్‌మెన్ కావాలంటే 9848099970, 9000321282 కాల్ చేయండి. NT-07167

PLOT FOR SALE

PROPERTY LOANS BAZAAR
91330 99319
81439 14147

CHANGE OF NAME

★I, MATHA SAI BABA alias PAVAN SAI, S/o. Matha Bala Prasad, R/o. H.No. 8-3-106, Second Bazar, Secunderabad, T.S. have Changed My Name to PAVAN ARYAVEER RAJPUT for all Record purpose. NT-326925

★I, BATHULA SAI KIRAN, S/o. Bathula Sudarshan Goud, R/o. H.No. 11-15-284, Doctors Colony, Saroornagar, Hyderabad-500 035, have Changed My Name to BATHULA SAI KIRAN GOUD for all purposes. NT-12705

★I, RAHUL SHAH, S/o. Mansukhlal Talakchand Shah, R/o. F-404, Greenmark Galaxy Apartment, Raghavendra Colony, Kondapur, Hyderabad-500 084, T.S. have Changed My Name from SHAH RAHUL AKA RAHULKUMAR MANSUKHLAL to RAHUL SHAH for all purposes. NT-Giridhar

★I, PRANJAL RAHUL SHAH, W/o. Rahul Shah, R/o. F-404, Greenmark Galaxy Apartment, Raghavendra Colony, Kondapur, Hyderabad-500 084, T.S. have Changed My Name from PRANJAL RAHUL AKA RAHULKUMAR SHAH to PRANJAL RAHUL SHAH for all purposes. NT-Giridhar

LOST

★I, SANGEETHA C, D/o. Subbaramaiah, R/o. 31/B, Hasthinapuram, Hyderabad, T.S. I have Lost My Passport bearing No: K3637560. If found, pls. Call: 7702514190. NT-326626

★I, RIZWAN ANSARI, S/o. Late A.M. Ansari, R/o. Kamala Memorial High School, 3rd Floor, Raghavendra Nagar, Nacharam, Hyd-500 076. I Lost My Property Document No: 5303/2014 (SRO Rajendra Nagar), travelling by Bike Upperpally to Rajendranagar Registration Office on 21/11/2024. If anybody found, pls. Call: 9885533028. NT-337306

★I, YELLAPRAGADA VIJAYA LAKSHMI, W/o. Late Yellapragada Sambasiva Rao, R/o. Vihanga, Block No. 18, Flat No. 1305, Gopanpally, R.R. Dist. T.S. Lost My Original Passport No: J2810191 while House shifting Banjara Hills to Gachibowli. If found, pls. Call: 9989245596. NT-337758

★I, POLADASARI SREE CHARAN, S/o. Late P.Narsaiah, R/o. TRT-142, Jawahar Nagar, RTC X Roads, Chikkadapally, Hyderabad, have Lost My Land Documents, Document Number: 7723/1986, in the year 1986, SRO Hayathnagar. If found, please: 8978961924. NT-99357

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34 Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

మహిళా సంఘాల్లో గోల్‌మాల్..

- తప్పుల తడకగా రికార్డులు
- సభ్యులకు తెలియకుండా తీర్మానాలు.. రుణాలు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 21: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి తక్కువ వడ్డీలకు రుణాలు ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలోని కెనరా బ్యాంకులోని కొన్ని సంఘాల్లో పని చేస్తున్న వీఏవోలు, వీవోలు , కొంతమంది గ్రూపు లీడర్లు కలిసి సభ్యులకు తెలియకుండానే రుణాలు తీసుకొని.. వాటిని చెల్లించకుండానే మరో రుణం పొందుతున్నారు. అలాగే ప్రతి నెల సజావుగా చెల్లిస్తున్న వారికి రుణాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో ఓ మహిళా సంఘంలో పదిమంది సభ్యులున్నారు. పాత రుణం తిరిగి చెల్లించే క్రమంలో ఓ సభ్యురాలు రూ.2 లక్షలు తిరిగి చెల్లింకచపోయినా ఆమెకు తిరిగి రుణాలిచ్చారు. దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ చెల్లించలేదు. కానీ, సజావుగా రుణాలు చెల్లిస్తున్న వారు.. కొత్త రుణం ఇవ్వాలని కోరగా మీరు లక్ష రూపాయలు రుణం చెల్లిస్తేనే తిరిగి రుణం వస్తుందని 15 రోజులుగా బుకాయిస్తున్నారు. దీంతో ఓ సభ్యురాలికి అనుమానం వచ్చి బ్యాంకుకు చేరుకొని మేనేజర్ సమక్షంలో పూర్తి వివరాలు(బుక్‌లో) పరిశీలించింది. సంఘం రుణాలు పొందిన వివరాలు, తిరిగి చెల్లించిన వివరాలు, తీర్మానాలన్నీ తప్పుల తడకగా ఉన్నాయి. సభ్యురాలికి తెలియకుండానే ఆమె పేరుతో రుణం తీసుకొని ఇతరులకు ఇస్తున్నారు. దీంతో బ్యాంకు మేనేజర్ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

పూర్తి వివరాలు బుక్‌లో నమోదు చేయలేదు

నర్కూడ గ్రామంలోని ఓ మహిళా సంఘంలో సదరు వ్యక్తులు పుస్తకంలో పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయలేదు. రుణాలు తీసుకోవడం కోసం తీర్మానం చేసిన వాటి వివరాలు సభ్యులకు చెప్పలేదని తమ దృష్టికి వచ్చింది. బుక్‌లో వివరాలు పరిశీలించగా అన్ని తప్పులు ఉన్నాయి. ఇలా తప్పులు చేస్తున్న సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకుంటాం. – కెనరా బ్యాంకు మేనేజర్ సాగర్ రెడ్డి

చైన్ స్నాచర్లపై ఉక్కుపాదం

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): చైన్ స్నాచర్లపై ఉక్కుపాదం మోపుతున్నామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు అన్నారు. ఈ ఏడాది ఎల్బీనగర్ జోన్‌లో 25 చైన్‌స్నాచింగ్ ఘటనలు జరుగగా అన్ని కేసులును ఛేదించామని చెప్పారు. ఆ కేసులు పరిష్కరించిన 18 మంది సిబ్బందిని సీపీ శనివారం కమిషనరేట్ కార్యాలయంలో అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా అహర్నిశలు కృషి చేస్తున్నామని, మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఎస్ఓటీ డీసీపీ మురళీధర్, అదనపు డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమిషనరేట్ కార్యాలయంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

నేర పరిశోధనలో సమన్వయంతోనే శిక్షలు

విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సుల్తాన్ ఉల్ ఉలూమ్ న్యాయ కళాశాలలో సదస్సులో మాట్లాడుతున్న విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

బంజారాహిల్స్,డిసెంబర్ 21: నేర పరిశోధనలో పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేస్తేనే నేరస్తులకు శిక్షలు పడతాయని స్టేట్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ న్యాయ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఇంటర్ కాలేజీ క్రైం సీన్ ఇన్వెస్టిగేషన్ పేరుతో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీజీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..గతంతో పోలిస్తే ప్రస్తుతం క్రైం సీన్ విచారణలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తులు తప్పించుకోవడానికి అవకాశాలు తక్కువగా ఉన్నాయన్నారు. క్రైం ఇన్వెస్టిగేషన్‌లో విచారణ అధికారి, ఫోరెన్సిక్ విభాగం నిపుణులతో పాటు కోర్టులో విచారణ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేస్తే నేరస్తులకు శిక్షలు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫోరెన్సిక్ డీజీ శారద అవదానం, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ప్రొఫెసర్ నందిని, సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జాఫర్ జావేద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గీత తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి..

అధిక వడ్డీలు కట్టలేక ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య

సాయి కిరణ్

బడంగ్‌పేట, డిసెంబర్21:ఆన్‌లైన్ బెట్టింగ్‌కు ఓ యువకుడు బలైన ఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. మహేశ్వరం పోచమ్మ బస్తీకి చెందిన ఎదిరే లక్ష్మి, కొమరయ్య దంపతుల కుమారుడు సాయికిరణ్ (21) శుక్రవారం పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయి కిరణ్ నారాయణగూడలోని ఓ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తల్లిదండ్రులు కాయ కష్టం చేసి కొడుకును బాగా చదివించాలని కళలు కన్నారు. అతడు మాత్రం ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డాడు. అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని ఉప్పుల ఊబిలో కూరుకుపోయాడు. దీంతో చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియలేదు. ఈ క్రమంలో తల్లిదండ్రులకు అప్పుల విషయం చెప్పలేక పోయాడు. వారికి భారం కాకూడదని.. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్నాడు. గమనించిన స్థానికులు సాయి కిరణ్ తల్లికి ఫోన్ చేసి చెప్పారు. దీంతో ఆమె ఇంటికి వచ్చి సాపు బతుకుల్లో ఉన్న కొడుకును 108లో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెండాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోచమ్మ బస్తీలో సాయి కిరణ్ మృతితో విషాద ఛాయలు అలుముకున్నాయి. అతడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగి పోయారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరికి గాయాలు

శామీర్‌పేట, డిసెంబర్ 21: ఓవర్ స్పీడ్‌తో ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. కర్కపట్లకు చెందిన శీలం దుర్గాప్రసాద్(27), స్నేహితుడు పి.నాగవంశీ నగరంలో పని నిమిత్తం శనివారం ద్విచక్ర వాహనంపై వెళ్లి సాయంత్రం తిరిగి వస్తున్నారు. మార్గమధ్యలో అలియాబాద్– కర్కపట్ల రోడ్డులో వస్తుండగా..ఓవర్‌స్పీడ్‌తో ద్విచక్ర వాహనం హెచ్‌బీఎల్ బస్టాప్ సమీపంలో ఒక్కసారిగా పల్టీలు కొడుతూ కింద పడింది. ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. నాగవంశీకి స్వల్ప గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాలెడ్జ్ సిటీలో అగ్నిప్రమాదం

డిస్ట్రిక్ 150 రెస్టారెంట్‌లో ఎగిసిపడుతున్న మంటలు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 21: మాదాపూర్ నాలెడ్జ్ సిటీలోని ఐటీ కారిడార్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకన్న, మాదాపూర్ ఫైర్ అధికారి ఫజల్ కథనం ప్రకారం... రాయదుర్గం సర్వేనం. 83 నాలెడ్జ్ సిటీలోని సత్వకు చెందిన బహుళ అంతస్తుల భవనం ఐదో అంతస్తులో డిస్ట్రిక్ 150 రెస్టారెంట్‌లో శనివారం తెల్లవారు జామున 6 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న మాదాపూర్ అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని దాదాపు రెండు గంటలు శ్రమించి మంటలను అదుపుచేశారు. కాగా అప్పటికే రెస్టారెంట్ మంటల్లో పూర్తిగా కాలిపోయింది. రెస్టారెంట్ అద్దాలు, గోడలు పగిలిపోయి, ఫర్నిచర్ సామాగ్రి, మద్యం బాటిళ్లు, విదేశీ మద్యం బాటిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. 4వ అంతస్తులో ఉన్న క్వారమ్ క్లబ్ అద్దాలు సైతం అగ్నిప్రమాదంలో ధ్వంసమయ్యాయి. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. ఆస్తినష్టం వివరాలు తెలియాల్సి ఉంది. భవనం ఆపరేషనల్ మేనేజర్ పియూష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు. అగ్ని ప్రమాదానికి గ్యాస్ పైపులైన్ లీకేజీ కారణమని, తద్వారా మంటలు వ్యాపించి చెలరేగినట్లు ఫైర్ అధికారులు తెలిపారు.

న్యాయం చేయాలంటూ.. ఫ్లడ్ లైట్ టవరెక్కిన మాజీ హోంగార్డు

ఖైరతాబాద్, డిసెంబర్ 21 : తెలంగాణ కోసం ఉద్యమించి ఉద్యోగాలు కోల్పోయిన హోంగార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఓ హోంగార్డు ఫ్లడ్ లైట్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. సైఫాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఎల్బీ స్టేడియం వద్ద ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వీరాంజనేయులు అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమ సమయంలో హోంగార్డుగా విధులు నిర్వహించాడు. నాడు ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతుండగా, ఆయనతో పాటు వందలాది మంది హోంగార్డులు ప్రత్యేక రాష్ట్ర పోరాటానికి మద్దతు తెలిపారు. దీంతో అప్పటి అధికారులు సుమారు 250 మంది హోంగార్డులను వివిధ కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగించారు. నాటి నుంచి తిరిగి ఉద్యోగంలోకి చేరేందుకు అనేక ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదు. దీంతో ప్రభుత్వం, అధికారులు తమకు న్యాయం చేయాలంటూ శనివారం ఎల్బీ స్టేడియం వద్ద ఉన్న ఫ్లడ్ లైట్ టవర్ ఎక్కాడు. అతన్ని గమనించిన పలువురు పోలీసులకు సమాచారం అందించగా, అక్కడికి చేరుకొని పోలీసులు అతన్ని కిందకు రావాలని కోరగా రాలేదు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నందుకు తమను అన్యాయంగా తొలగించారని, దీంతో ఉద్యోగాలు లేక కుటుంబ పోషణ భారమై జీవిస్తున్నామని వాపోయాడు. తక్షణమే తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరాడు. పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినకపోవడంతో ఫైర్ ఇంజన్‌తో పాటు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందాన్ని పిలిపించారు. పెద్ద నిచ్చెన సాయంతో వారు బాధితుడిని సురక్షితంగా కిందకు దించారు. అనంతరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చెకోలేకార్ లక్ష్మీ శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా సన్మానిస్తున్న రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు

చంచల్‌గూడ జైలును సందర్శించిన ఫుడ్ కమిషన్ సభ్యులు

ఫుడ్ కమిషన్ సభ్యులు కొంతం గోవర్ధన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : చంచల్‌గూడ జైలును తెలంగాణ ఫుడ్ కమిషన్ సభ్యులు కొంతం గోవర్ధన్‌రెడ్డితో పాటు అధికారులు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. నిత్యావసరసరుకులు నిల్వ ఉంచిన గది, వంటగది, ఖైదీలకు అందించే ఆహారపు మెనూను పరిశీలించారు. జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్ కమిషన్ సభ్యులకు వివరాలు తెలియజేశారు. ఖైదీలకు అందించే ఆహారపు నాణ్యతను పరిశీలించిన అధికారులు, భోజన వసతుల గురించి కమిషన్ సభ్యులు ఖైదీలను అడిగి తెసుకున్నారు. ఆహారం రుచి, శుభ్రత పట్ల జైలు అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తలను పర్యవేక్షించారు. జైలులో ఉన్న ఆసుపత్రిని సందర్శించి, ఖైదీల ఆరోగ్యానికి వైద్యులు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీల ఆరోగ్య భద్రత గురించి ఆసుపత్రి అందిస్తున్న సేవలను గమనించారు.

ధ్యానంతోనే అత్యుత్తమ ఫలితాలు

సిటీబ్యూరో, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ):క్రియాయోగా ధ్యానంతో అత్యుత్తమ ఆధ్యాత్మిక ఫలితాలు పొందవచ్చునని యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు స్వామి స్మరణానంద తెలిపారు. ఆత్మసాక్షాత్కార మార్గం క్రియాయోగా ధ్యానం ద్వారా సులభతరమవుతుందని చెప్పారు. క్రియాయోగా ధ్యానానికి సంబంధించిన ప్రాథమిక అంశాలపై సికింద్రాబాద్‌లోని ఆర్యవైశ్య అభ్యుదయ కార్యాలయంలో శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో